ఏబీసీ మంత్రం.. ప్రజలకు అభయం..

వీధి కుక్కల నియంత్రణకు ఏబీసీ ఆపరేషన్లు

- మొత్తం 5,600 కుక్కలకు ఆపరేషన్లు పూర్తి
- గతంలో 4,600.. ప్రస్తుతం వెయ్యింటికి..
- ఒక్కో దానికి ఖర్చు రూ.1650లు
- కుక్కల నుంచి ప్రజలను రక్షించేందుకు..
- ఐదేళ్ల తర్వాత పూర్తిస్థాయి ఫలితాలు



కుక్కలను పట్టుకుంటున్న బ్లూక్రాస్ సభ్యులు

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల నుంచి ప్రజలను కాపాడేందుకు అధికారులు, పాలకవర్గం సభ్యులు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నారు. కుక్కల నుంచి ప్రజలను కాపాడటంతో పాటు వాటి పునరుత్పత్తిని తగ్గించేందుకు ఎనిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) ఆపరేషన్ చేయిస్తున్నారు. కుక్కకాటు, రేబిస్ వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేయిస్తున్నారు. కుక్కల నుంచి ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకూడదనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఇందు కోసం రూ.92 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. రానున్న ఐదేళ్లలో కుక్కల పునరుత్పత్తి పూర్తి తగ్గి వాటి నుంచి ప్రజలను కాపాడే విధంగా ప్రణాళిక రూపొందిస్తూ అందుకు చర్యలు తీసుకుంటున్నారు.

బోడుప్పల్‌లో 10,500 కుక్కలున్నట్లు అంచనా

- బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో మొత్తం 10,500 కుక్కలు ఉన్నట్లు అధికారులు, పాలకవర్గం అంచనా వేశారు. బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ వారికి వీధి కుక్కలకు ఎనిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) ఆపరేషన్ చేయిస్తున్నారు. ఒక్కో కుక్కకు రూ.1650 ఖర్చు అవుతోంది. రేబిస్ నివారణ వ్యాక్సిన్, స్టెరిలైజేషన్‌కు రూ.1450, కుక్కలను పట్టుకోవడానికి, ఆహారం, తిరిగి వాటిని పట్టుకున్న చోటే వదిలి పెట్టేందుకు మరో రూ.200లు ఖర్చు చేస్తున్నారు.
- మొదటి విడతగా 2020 సంవత్సరం ఆగస్టు 14వ తేదీ నుంచి 2020 అక్టోబర్ 19వ తేదీ నాటికి మగ కుక్కలు 1026, ఆడ కుక్కలు 1002 పట్టుకుని ఆపరేషన్ చేయించారు.
- రెండో విడతగా 2021 సంవత్సరం మార్చి 25వ తేదీ నుంచి 2021 సంవత్సరం జూలై 15వ తేదీ నాటికి మగ కుక్కలు 499, ఆడ కుక్కలు 506లకు ఆపరేషన్ చేయించారు.
- మూడో విడతగా 2022 సంవత్సరం మార్చి 9వ తేదీ నుంచి 2022 జూన్ 22 తేదీ వరకు మగ కుక్కలు 314, ఆడ కుక్కలు 288లకు ఆపరేషన్ చేయించారు.
- నాలుగో విడతగా 2023 సంవత్సరం జనవరి 18వ తేదీ నుంచి 2023 ఏప్రిల్ వరకు 30వ తేదీ వరకు మగ కుక్కలు 498, ఆడ కుక్కలు 459లకు ఆపరేషన్ చేయించారు.
- ఐదో విడతగా వెయ్యి కుక్కలు ఆపరేషన్ చేసేందుకు కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. 2023 ఆగస్టు మాసంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా ఇప్పటి వరకు 50 కుక్కలను పట్టుకుని ఆపరేషన్‌కు పంపించారు.

ఐదేళ్ల తర్వాత పూర్తి ఫలితాలు..



ప్రస్తుతం చేపట్టిన ఎనిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) కార్యక్రమం వల్ల వీధి కుక్కల సమస్య పరిష్కారం అయ్యేందుకు ఐదేళ్ల సమయం పడుతుంది. ఐదు తుండం వంపడం దట్టరిత్యా నేరం. ఏదైనా కాలనీలో కుక్కల సమస్య తీవ్రంగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి. ప్రస్తుతం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల కుక్కల ఉత్పత్తి క్రమేపీ తగ్గిపోయి వాటి సంఖ్య తగ్గుతోంది. అంతేకాకుండా ఏబీసీ, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ వల్ల వాటిల్లో క్రోధం తగ్గి కరవడం మానేస్తాయి. నగర ప్రజలు కూడా పూర్తి స్థాయిలో సహకరిస్తే పూర్తిస్థాయి ఫలితాలు వస్తాయి.

- జి.వేణుగోపాల్‌రెడ్డి, కమిషనర్, బోడుప్పల్

రాఖీ సందడి


మల్కాజిగిరి: చెట్టుకు రాఖీలు కడుతున్న త్రివేణి పాఠశాల విద్యార్థులు



మల్లాపూర్: అకాడమిక్ హైట్స్ బచ్‌పన్ పబ్లిక్ స్కూల్‌లో చిన్నారులు

రాఖీ పౌర్ణమి వేడుకలను అన్ని స్కూళ్లలో బుధవారం సందడిగా నిర్వహించారు. విద్యార్థులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులకు మహిళలు, పార్టీ కార్యకర్తలు రాఖీలు కట్టారు. రాఖీ పండగను పురస్కరించుకుని ప్రధాన మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. అదేవిధంగా కొనుగోలుదారులతో స్వీట్‌షాపులు కిక్కిరిసిపోయాయి.


బోడుప్పల్: లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో రాఖీలు కడుతున్న చిన్నారులు


కాప్రా: కార్పొరేటర్ స్వర్ణరాజ్‌కు రాఖీ కడుతున్న జీహెచ్ఎంసీ కార్మికులు


బోడుప్పల్: జేజీఆర్ హైస్కూల్‌లో రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు

కబడ్డీ టోర్నమెంట్‌లో సత్తాచాటిన విద్యార్థులు



కబడ్డీ టోర్నమెంట్‌లో విజయకేతనం ఎగురవేస్తున్న విద్యార్థులు

ఉప్పల్: జోనల్ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌లో శ్రీనివాస హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని పాఠశాల అధ్యాపకులు మురళీకృష్ణల్, సత్య సురేష్ తెలిపారు. 28, 29 తేదీల్లో ఉప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన జోనల్ లెవల్ టోర్నమెంట్‌లో తమ విద్యార్థులు అండర్–17 బాలికలు విజేతగా నిలిచినట్లు తెలిపారు. జిల్లాస్థాయి పోటీలకు 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. అండర్–14కు ముగ్గురు బాలికలు, అండర్–14కు ఇద్దరు బాలురు ఎంపికైనట్లు తెలిపారు.

ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా కుడుముల ప్రదీప్



ఉప్పల్: ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అకుల మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఉప్పల్ నియోజకవర్గ వైఎస్సార్ టీపీ ఇన్‌ఛార్జ్ కుడుముల ప్రదీప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బోరంపేట రామ ముదిరాజ్, మస్తాన్ భాయ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చింతల నర్సింహారెడ్డి, వీరేష్, జితేందర్‌రెడ్డి సుధాకర్ శెట్టి, వక్కాతి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసంతపురి కాలనీ సమస్యలను పరిష్కరిస్తా


రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: వసంతపురి కాలనీ సమస్యలు పరిష్కరిస్తానని కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. యూజీడీ పాత పైపులైన్లు ఉండటంతో తరచూ మురుగునీటి సమస్య వస్తోందని, రోడ్డు దెబ్బతిన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. నూతన యూజీడీ నిర్మాణం తర్వాత రోడ్డు నిర్మాణం చేపడతామని కార్పొరేటర్ స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, మేనేజర్ వేణుగానయుడు, వీఎ రజనీకాంత్, బాబు, సత్యనారాయణ, సంపత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మోదీకి పాలాభిషేకం

గౌతంనగర్: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.200లు, ఉజ్వల కనెక్షన్‌పై రూ.400లు తగ్గించినందుకు బుధవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్‌లో ప్రధాని మోదీకి పాలాభిషేకం చేశారు. నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, లక్ష్మీనారాయ, మహిళా అధ్యక్షురాలు మంజుల, నాయకులు గణేష్ ముదిరాజ్, వెంకటేశ్వర్, అమర్, ప్రసాద్, నర్సింగ్, మల్లారెడ్డి, సాగర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం


మంగాపురం కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ మంగాపురం కాలనీలో రూ.60 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డ పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్థానిక కార్పొరేటర్ జితేంద్రనాథ్‌తో కలిసి ప్రారంభించారు. ప్రతి డివిజన్‌లో మౌలిక వసతులు కల్పించడానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, బలవంతరెడ్డి, పరమేష్, ముర, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలు అందించాలి

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. అల్వాల్ పోలీస్‌స్టేషన్ వద్ద నాగరాజు టిఫిన్స్ అండ్ మీల్స్ సెంటర్‌ను ఆయన కార్పొరేటర్ జితేంద్రనాథ్‌తో కలిసి ప్రారంభించారు. నిర్వాహకులు నాగరాజు, వెంకటేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.


మీల్స్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కుషాయిగూడ: మేడ్చల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వచ్చేనెల 9వ నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ బీటర్ మధుసూదన్‌రావు, సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ డి.కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, రోడ్డు ప్రమాదం వంటి కేసులతో పాటు పెండింగ్‌లో ఉన్న కేసులు రాజీ కుదుర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కేసుల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

మల్కాజిగిరి: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ విభాగం సీఐ శివకుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ ఆర్‌ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలను అందజేశారు. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. ఏఎస్ఐలు రామ్మోహన్, నర్సింహా ఉన్నారు.



రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్‌మెంట్‌లో రూ.18 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, ఇందిరానగర్, నెహ్రూనగర్, గోకులేనగర్, కామాక్షిపురం, ఓల్డ్ రామంతాపూర్‌లో రూ.32 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా నియోజకవర్గ పరిధిలో అన్ని బస్తీల్లో, కాలనీల్లో రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్పొరేటర్ శ్రీవాణి, జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ శ్వేతశ్రీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, నిషాంత్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

క్లుప్తంగా...

ఆర్టీసీలో ప్రయాణించే మహిళలకు ఆఫర్


వివరాలను వెల్లడిస్తున్న కవిత

బోడుప్పల్: రాఖీ పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు తెలంగాణ ఆర్టీసీ ఆఫర్ ప్రకటించినట్లు చెంగిచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కవిత వెల్లడించారు. చెంగిచర్ల ఆర్టీసీ డిపోలో బుధవారం ఆమె మాట్లాడుతూ రాఖీ పండుగ రోజు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళలు తమ టికెట్ వెనుక పేరు, ఫోన్ నంబర్ రాసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయాలన్నారు. అనంతరం డ్రా తీసి గెలిచిన మహిళలకు విలువైన బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా సతీష్ కుమార్



ఉప్పల్: భారతీయ జనతాపార్టీ ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎం.సతీష్ కుమార్‌ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, డాక్టర్ లక్ష్మణ్, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు సతీష్ అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కట్టుబడి నిజాయతీగా పని చేస్తానని అన్నారు.

స్పందించకపోతే సమ్మెకు సిద్ధం


సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

అల్వాల్: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కొటూరాణి అన్నారు. మల్కాజిగిరి మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమావేశం వినాయకనగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీలు నెరవేరలేదన్నారు. స్పందించకపోతే సమ్మెకు సిద్ధమవుతామని, ఇప్పటికే అధికారులకు సమ్మె నోటీసు అందజేశామన్నారు. ఆశాలత, రాణి, సునీత, రమాదేవి, మీనాక్షి, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి

ఉప్పల్: చిలుకానగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బుధవారం ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. చిలుకానగర్ డివిజన్ పరిధిలో నిర్మించే మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. జెడ్సీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. బన్నాల ప్రవీణ్, ఎద్దుల కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే పోరాటం

బీజేపీ నేత గడ్డం సాయికిరణ్

కాప్రా: ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసమే తన పోరాటం అన్నారు బీజేపీ నేత గడ్డం సాయికిరణ్. బుధవారం కాప్రా డివిజన్‌లో పర్యటించిన ఆయన సాయిప్రియ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, అశోక్‌నగర్, దాబాగార్డెన్, కమ్లమైనమ్మ రోడ్ తదితర ప్రాంతాల్లో కాలనీవాసులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలలుగా డివిజన్‌లో పలు కాలనీల్లో వీధి దీపాలు లేక అంధకారంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో స్థానికులు రోడ్లపైకి రాలేకపోతున్నారని.. చిమ్మచీకట్లో అకీసులు, కార్యాలయాల నుంచి వచ్చేవారు తమ ఇళ్లకు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ నేతలు రాగి వెంకట్‌రెడ్డి, పారుపల్లి హనుమంతరావు, మంజునాథ్, విజయ్‌కుమార్, సిద్ధార్థ, నిరీష్, మల్లికార్జున, తరుణ్ సింగ్, ఉదయ్, వీణ శంకర్, సుధాకర్, సుదర్శన్‌రెడ్డి, గడ్డం వెంకటసాయి, రాజు పాల్గొన్నారు.


కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేత గడ్డం సాయికిరణ్

మల్లికార్జున్‌గౌడ్‌కు కరాటేలో సెవెన్త్ డాన్ జపాన్ డిప్లొమా

మల్లాపూర్: ముంబై ప్రియదర్శిని స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగిన కరాటేలో గ్రేడింగ్ టెస్ట్ జపాన్ ఫుకుకోసి షోటోకాన్ అసోసియేషన్ వరల్డ్ జపాన్ గ్రాండ్ మాస్టర్ కుచిన్ ఫుకుకోసి గ్రేడింగ్ టెస్ట్‌ను నిర్వహించారు. మల్లాపూర్‌కు చెందిన కరాటే రంగు మల్లికార్జున్‌గౌడ్ సెవెన్త్ డాన్ జపాన్ డిప్లొమా సర్టిఫికెట్ సాధించారు. నటుడు సుమన్, సౌత్‌ఆఫ్రికా నుంచి బ్రాండర్ ఈవెన్, పూనకోసి చేతులమీదుగా సర్టిఫికెట్‌ను రంగు మల్లికార్జున్‌గౌడ్ అందుకున్నారు. అనంతరం రంగు మల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ సెవెన్త్ డాన్ జపాన్ సర్టిఫికెట్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వివిధ కరాటే అసోసియేషన్ ఇండియా జాతీయ స్థాయిలో కరాటేలో ముందుంజలో ఉండేందుకు దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్‌గౌడ్, బీఓఎస్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, సాయికిరణ్, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


కరాటేలో సెవెన్త్ డాన్ జపాన్ డిప్లొమా సర్టిఫికెట్ అందుకుంటున్న రంగు మల్లికార్జున్‌గౌడ్

త్వరలోనే నీటి సమస్యకు పరిష్కారం


కృష్ణానగర్‌లో పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: త్వరలోనే నీటి సమస్య తీరనుందని కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ రోడ్డు నంబరు–3లో మంచినీటి పైప్‌లైన్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కాలనీలో లోప్రెషర్ వంటి సమస్యలతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతుండటంతో నూతన పైప్‌లైన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, వాటర్‌వర్క్స్ ఏఈ వేణుగోపాల్, సుబేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట


కాప్రా సైనిక్‌పురి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి


బండారి లక్ష్మారెడ్డితో కేసీఆర్ మల్లికార్జుననగర్ కాలనీ నూతన కమిటీ

కాప్రా: రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం సైనిక్‌పురిలోని తన కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం చర్లపల్లి డివిజన్ నాగార్జునసాగర్ కాలనీకి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు నగేష్‌కు చెక్కు అందించారు. బీఆర్ఎస్ నేతలు, బీఆర్‌ఎస్ అనుచరులు, లబ్ధిదారులు ఉన్నారు.

నూతన కమిటీకి అభినందనలు

కాప్రా డివిజన్ కేసీఆర్ మల్లికార్జున నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం బండారి లక్ష్మారెడ్డి ఆయన కార్యాలయంలో అభినందించారు. ఇంద్రయ్య, వాసంశెట్టి రాంబాబు, మామిడిపల్లి రాంబాబు, లింగస్వామి, పరశురాం, రాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.